క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామన్నపేట : రామన్నపేట 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, నిధానపల్లి, సిర్నేముల, లక్ష్మాపురం, కొత్తగూడెం, సిరిపురం, వెల్లంకి, కొమ్మాయిగూడెం, జనంపల్లి, దుబ్బాక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ జి.నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'ఉపాధి' పనుల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట, మర్రిగూడెం, చొల్లేరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం, తిమ్మాపురం, పోసానికుంట, రహీంఖాన్‌పేటలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ యాదగిరి పరిశీలించారు. ఆయన వెంట ఏపీఓ రమేష్, టీఏ యాదిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నోముల రవీందర్‌రెడ్డి, బూడిద స్వామి, సతీష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ శుక్రవారం ఆస్పత్రి ఆర్‌ఎంఓకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కలెక్టరేట్ ఏఓకు నాగేశ్వరాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వీ వెంకటేష్, పద్మ, షకీల్, సాయి నివాస్, వాహేద్, రాజేష్, వెంకటేష్, నవీన్, శ్రవణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండాలో కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రవీతన్, సౌమ్య, సర్పంచ్ పాండురంగ, పంచాయతీ కార్యదర్శి చంద్‌పాషా, విజయలక్ష్మి, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సర్వే

రామన్నపేట : మండల కేంద్రంలో చిట్యాల-భువనగిరి రోడ్డు విస్తరణకు శుక్రవారం ఆర్ అండ్ బీ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వేలో డీఈ షహనాజ్‌హుస్సేన్, ఏఈ రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ కార్యదర్శులు

రామన్నపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కట్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రసూల్, స్వరూప, చంద్రశేఖర్, శిరీష, రమేష్, నరేష్, ఉపేందర్,పవన్, లావణ్య, సుధ, అయ్యపరెడ్డి, విఠల్,మహేష్ పాల్గొన్నారు.

కాచరాజు జయప్రకాశ్‌కు నివాళి

భువనగిరిటౌన్ : తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి, కవి, సామాజిక సేవకుడు కాచరాజు జయప్రకాశ్‌రావు (76) గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన మృతిపట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, అశోక్, రమేష్, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, అతికిలక్ష్మీనారాయణ ఉన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీ

భువనగిరి : గతేడాది ఆలేరు సమీపంలో రోడ్డు పనులు చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో రాయగిరి గ్రామానికి చెందిన మృతి చెందారు. ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ప్రకటించిన రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శుక్రవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

చౌటుప్పల్ : అక్రమంగా గోవులను తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో బండ్లగూడ ప్రాంతానికి చెందిన మహ్మద్ సాజిద్‌అలిఖాన్, విద్యానగర్‌కు చెందిన షేక్ అహ్మద్‌ఖురేషీలు చంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన మహ్మద్ షేక్‌జియావుద్దీన్ కంటైనర్‌కు డ్రైవర్‌లుగా పనిచేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా కంచెల్లి ప్రాంతం నుంచి 3ఆవులు, 9 ఎద్దులు, 7 పెయ్య దూడలు, 72 లేగ దూడలు కొనుగోలు చేసి కంటైనర్‌లో లోడ్ చేసుకున్నారు. అక్కడి నుంచి బహదూర్‌పురాలోని కబేళాకు తరలిస్తున్నారు. ఆ క్రమంలో పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు కంటైనర్‌ను పట్టుకున్నారు. రవాణా సమయంలో సరైన ఆహారం, నీరు అందించకపోవడం, తొక్కిసలాట కారణంగా 3ఆవులు, 3ఎద్దులు మృతిచెందాయి. పట్టుబడిన వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలోని గోవులు, దూడలను గోశాలకు తరలించారు. నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఎస్‌ఐ అనిల్ తెలిపారు.

గుంతల రోడ్లతో అవస్థలు

- ఆలేరు మండలంలో మరమ్మతులకు నోచుకోని రహదారులు
- ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం



గుంతలమయంగా ఆలేరు- మంతపురి రోడ్డు



ఆలేరు-జనగాం వెళ్లే రోడ్డు దుస్థితి..

ఆలేరురూరల్: మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. పదిహేనేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో గుంతలమయంగా మారాయి. మరమ్మతులు చేపట్టాని ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. సర్వసభ్య సమావేశాల్లోనూ రోడ్లకు మరమ్మతులు చేయాలని తీర్మానాలు ప్రవేశపెట్టినా స్పందన కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్ల దుస్థితి ఇలా..

ఆలేరు పట్టణం నుంచి బాహదూర్‌పేట, మంతపురి, ఇక్కుర్తి, శర్బనాపురం, గొలనుకొండ, అమ్మనబోలు వరకు 15 కిలో మీటర్లు మేర రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఇటు జీలాల్‌పురం, మోటకొండూర్, మోత్కూర్ రూట్‌లోని రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి. కొలనుపాక, రాజనగం, దూది వెంకటాపురం, రాజాపేట వరకు 30 కిలో మీటర్లు, ఆలేరు నుంచి గుండ్లగూడెం, శ్రీనివాస్‌పురం, పటేల్‌గూడెం, జనగాం వెళ్లే పాత రోడ్డు నేషనల్ హైవేకు లింకు రోడ్డుగా ఉంది. ఈ రోడ్లు వేసి ఏళ్లు గడుస్తుండడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా.. ఆలేరు నుంచి మంతపురి వరకు బీటీ రోడ్డు అభివృద్ధికి ఆరు నెలల క్రితం రూ.60లక్షలు మంజూరు కాగా అధికారుల ఉదాసీనత కారణంగా జాప్యం జరుగుతోంది. ఇప్పటికైన గుంతలమయంగా మా రిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

విన్నవించినా ఫలితం లేదు



మాగ్రామం నుంచి ఆలేరు పట్టణానికి, మోటకొండూర్ మండలానికి వెళ్లే రోడ్డు మొత్తం ధ్వంసమయ్యాయి. మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యేకు ఎన్నో సార్లు ప్రజాదర్బార్‌లో వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయింది.

– వల్లె సంతోష్, ఆలేరు, మంతపురి

బీటీ రోడ్డు వేయాలి



ఆలేరు నుంచి శర్బనాపురం వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. పదిహేనేళ్లుగా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఈ రోడ్డు వెంట ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. రాత్రి సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది.

– జహంగీర్, పటేల్‌గూడెం

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్

తుర్కపల్లి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. ధాన్యం నింపడానికి ప్రభుత్వం ఇస్తున్న గోనె సంచులు పూర్తిగా పాడైపోయి వస్తున్నాయని దీంతో ధాన్యం రోడ్ల పాలవుతుందని వెంకటాపూర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో నిర్వహిస్తున్న అక్రమ వెంచర్ల పైన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అధికారులే వెంచర్ నిర్వాహకులకు సహకరిస్తున్నారని దత్తాయపల్లి సర్పంచ్ గిద్దె కరుణాకర్ నిరసన వ్యక్తం చేశారు. ముల్కలపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిలో వెంకటాపూర్ పరిధిలోని మర్రికుంట తండాకు చెందిన వారికి ఇంటి స్థలాలకు పట్టాలు తహసీల్దారే ఇస్తున్నారని ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇస్తలేరని ముల్కలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వేదికలు ఇంకా ప్రారంభం కాలేదని దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. పశువుల డాక్టర్లు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వారి భూమిని మార్టిగేజ్ చేసుకొని కోఆపరేటివ్ బ్యాంకులల్లో రుణాలు తీసుకుంటుంటే సంతకం చేయడానికి కూడా డబ్బులు తీసుకుంటున్నారని తిర్మాలపూర్ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్, శ్రీనివాస్, నవీన్, ప్రతిభారాజేశ్‌నాయక్, మోహన్‌బాబునాయక్, కనకలక్ష్మి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, మల్లప్ప, బిచ్చునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, రహెమత్‌షరీఫ్, వైద్యాధికారి సుధీర్ రెడ్డి, ఏఓ దుర్గేశ్వరీ, పీఆర్ ఏఈ తులసీకృష్ణ, పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

భువనగిరి : పట్టణంలో శ్రీ శివభక్త మార్కండేయ ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పద్మశాలీ కమిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ ఎల్లమ్మ, పద్మశాలి పట్టణ కమిటీ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ అధ్యక్షుడు చుంచు నాగభూషణం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాస్ ధనుంజయ్య, నాయకులు నరసింహా, శ్రీధర్, రాములు, పద్మ, సువర్ణ, బాబురావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



ఆలేరురూరల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : వచ్చే నెల 4వ కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా సీపీఐ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, పాదయాత్రల ప్రజా సమస్యలను తెలుసుకున్నామన్నారు. కాగా ముగింపు సమావేశం సందర్భంగా లక్ష మందితో బహిరంగసభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సభకు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తరుగు పేరుతో తూకంలో కోత విధించకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు విక్రయించకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడ్డ నాగభూషణం, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, భీమగాని నర్సింహ, రాములు, సాయిరెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, బాల్‌నర్సింహ, యాదగిరి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాడబోయిన కనకయ్య, ఆంజనేయులు, రాజారెడ్డి, ఉప్పలయ్య, జహాంగీర్, వెంకటేష్, అలియాబేగం పాల్గొన్నారు.

పోచంపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 5వ వార్డులోని మహామ్మాయి కాలనీ, 6వ వార్డులోని రాంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వీధులలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ మహామ్మాయి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, మల్లారెడ్డి, దేవరాయ కుమార్, భోగ కిరణ్, నర్సింహ, భోగ రాములు, ఏల్లేశ్వర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



రైతులతో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్: ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పేరుకుపోయిన ధాన్యం కుప్పలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచకపోగా తరుగు పేరిట రైతులను నిండా ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని, తరుగు పేరిట దోపిడీని అరికట్టాలన్నారు. ఆయన వెంట బ్లాక్, మండల, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, నాయకులు బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, పన్నాల రాజిరెడ్డి, కల్లెం దయాకర్‌రెడ్డి, కడగంచి వెంకటేశం, ఏనుగు రవీందర్‌రెడ్డి, యాన నర్సింహారెడ్డి పలువురు నాయకులు తదితరులున్నారు.

పాలీసెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి: పాలీసెట్- 2023 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన చెందిన చిక్కా అక్షర ఎంపీసీ విభాగంలో 113 మార్కులు సాధించి 73వ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచింది. భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గోరెంకల అక్షర 109 మార్కులతో 154వ ర్యాంకు, మహ్మద్ జీబా 106 మార్కులతో 285 ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఎంబైపీసీ విభాగంలో చిక్కా అక్షర 113 మార్కులతో 17వ ర్యాంకు, మహ్మద్ జీబా 105 మార్కులతో 140 ర్యాంకు సాధించారు. వీరిని పాలీసెట్ జిల్లా కన్వీనర్ షఫియాజ్ అక్తర్ అభినందించారు.

బీబీనగర్: పాలిటెక్నిక్ ఫలితాల్లో బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి మహహ్మద్ అబ్దుల్ జీషాన్ రాష్ట్ర స్థాయిలో 192, జిల్లా స్థాయిలో 3వ ర్యాంక్‌లో సాధించి తన సత్తా చాటాడు. సర్పంచ్, పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ విద్యార్థిని అభినందించి సన్మానించారు.

మోత్కూరు : మండలంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన ఎండీ జీబా శుక్రవారం ప్రకటించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ విభాగంలో 285 ర్యాంకు సాధించింది. ఐఏఎస్ సాధించడమే లక్ష్యమని తెలిపింది.

రైతు సమస్యల పరిష్కారంలో విఫలం

బొమ్మలరామారం : రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. నెలల తరబడి ఐకేపీ కేంద్రాల్లో రైతులు పడిగాపులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలతో దినదిన గండంగా గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులు తొలిగేలా కొనుగోళ్లు వేగంగా జరపని పక్షంలో అఖిల పక్షాలతో కలసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రంగారామాగౌడ్, మండల అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, వేముల నరేష్, ఆరే కృష్ణ, బీర గణేష్, తూంకుంట గణేష్, భూపాల్, ముక్కెర్ల గణేష్, పరిద మహేష్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ పండుగ

మోటకొండూర్: మండలంలోని చందేపల్లి గ్రామంలో దుర్గమ్మ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోనాల వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూదిపాల మున్నీ, దూదిపాల అరవింద్‌రెడ్డి, పైళ్ల వెంకటరెడ్డి, నగేష్, రవీందర్ రెడ్డి, సుదగాని నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

బెల్లి లలిత ఆశయసాధనకు కృషి చేయాలి



భువనగిరి : బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



వలిగొండ : బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

భువనగిరి : బెల్లి లలిత ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై లలితక్క విగ్రహ ఏర్పాటుకు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు, ప్రజా ఫ్రంట్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు బెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తంగళ్లపల్లి రవికుమార్, రాంచంద్రయ్య, వెన్నెల , సిద్దేశ్వర్, శ్రీశైలం, చల్లగురుగుల రఘుబాబు,సురేష్, వీరేష్, రమేష్, మధుకర్, భాగ్యరాజ్, శివ, ఉపేందర్ పాల్గొన్నారు.

బెల్లి లలిత జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

మోత్కూరు : పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ గాన కోకిల, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమకారిని బెల్లి లలిత జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం బెల్లి లలిత వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న పడిశాల మాజీ సర్పంచ్ దబ్బెటి నర్సయ్య, బెల్లి లలిత అక్క కుమారుడు శ్రీరాముల మురళి, నాయకులు బయ్యని రాజు, వేణు, మామిడాల యాకేష్, నల్ల కుమార్, బత్తిని ప్రభాకర్, కురిమిల్ల రాములు, మొరిగాల సురేష్, హరీష్, స్వామి పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు పురుగుల వెంకన్న, జంగ శ్రీను, మండల నాయకులు పురుగుల మల్లయ్య, జంగ వెంకటనర్సు, పురుగుల రమేష్, జంగ నాగరాజు, జంగ నరేష్, నల్ల మధు, కొమురయ్య, దండబోయిన నరేష్, పురుగుల మారయ్య, పురుగుల మల్లయ్య, పురుగుల నాగరాజు, సతీష్, నవీన్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ప్రజా గొంతుక బెల్లి లలిత వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిష్టఫర్,ఎల్లంకి మహేష్, మామిళ్ల రత్నయ్య, ఎర్ర మహేష్, రాచకొండ కృష్ణ, మొగిలిపాక గోపాల్, సంకటుడ్డి హరికృష్ణ, నాగిల్లి యాదగిరి, బుడ్డి రజిత, సైదులు, మహేష్, గండ్ల రాజు, బీటుకూరు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి



పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన దూసరి శ్రీకాంత్, కంసాని చిన్నతోపాటు 100 మంది యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో సురుపంగ కార్తిక్, ఆరె రాజేష్, నూదగాని శ్రావణ్, బండి శేషు, కందిగంట ప్రశాంత్, నర్సింగ్, కోల రాము, కోల లక్ష్మణ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, నాయకులు ఆవుల సాయి, ఆరె శివకుమార్ పలువురు నాయకులు తదితరులున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బొమ్మలరామారం : దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్ర వారం అవగాహన కల్పించారు. అపద సమయంలో 100కు డయల్ చేయాలన్నారు. గ్రామ యువతతో రక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం



బీబీనగర్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుధాకర్ గౌడ్

తుర్కపల్లి: కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపూర్ సర్పంచ్ మహేందర్ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం కౌన్సిలర్ కామిశెట్టి శైలజభాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, వైద్యుడు జయంత్, సత్యనారాయణ, పద్మ, శ్రీను, నాగరాజు, స్వాతి, చంద్రకళ, అనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంను ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరు కంటిపరీక్షలు చేయించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు సోమయ్య, ఎంపీటీసీ దోమల సతీష్, ఉపసర్పంచ్ చిట్టిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల వైద్యాధికారి అశ్వినికుమార్, క్యాంప్‌అధికారి వెంకట్ హెచ్‌ఈ గోపాల్ పాల్గొన్నారు.

బీబీనగర్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని భట్టుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, సర్పంచ్ మాధవిపురుషోత్తం, పీహెచ్‌సీ వైద్యులు యాదగిరి, ఏఎన్‌ఎమ్ సరస్వతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



బాధిత కుటుంబ సభ్యులతో చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఫిబ్రవరి 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన వ్యక్తుల కుటుంబాలకు టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రకటించిన ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష, గాయపడిన నలుగురికి రూ.50వేల చొప్పున ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పన్నాల రాజిరెడ్డి, బ్లాక్, మండల, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్, బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, దేవేందర్‌రెడ్డి, బొమ్మ మైసయ్య, యాదయ్య, మల్కాపురం నర్సింహ, భార్గవ్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, ఎజాస్ పాష, లింగారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఉక్కుర్తి నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన రూ. 10వేలు అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన కాడిగళ్ల నరసింహ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, ఎండీ సలీం, బర్ల నాగార్జున, ఎల్లంకి స్వామి, కొడిగళ్ల యాదయ్య, కొంపెల్లి సత్తయ్య, బొడిగె చందు, మామిండ్ల యాదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన జట్టోజి బ్రహ్మాచారి ఇటీవల మృతి చెందాడు. ఎంపీపీ సుధాకర్‌గౌడ్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ సంతోషరమేష్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండయ్య, జంగయ్య, వెంకటేష్, దర్శన్, ఐలేష్ బ్రహ్మాచారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి : మందుల సామేల్

అడ్డగూడూరు : నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. రైతులకు నాణ్యమైన వరి , పత్తి, కంది, పెసర విత్తనాలు అందేలా వ్యవసాయ శాఖ అధికారులకు చూడాలన్నారు. మండలంలో నిర్వహిస్తున్న ధ్యానం కొనుగోలు కేంద్రాల్లో 50 శాతం కొనుగోలు జరగలేదన్నారు. ధాన్య బస్తాలు లారీల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు లారీల సమస్యను పరిష్కరించి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొప్పుల వెంకన్న, అంజయ్య, కొప్పుల ముత్తయ్య, పద్మారావు, నాగయ్య, యాదగిరి, ముత్తయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ల పరిశీలన

రాజాపేట: కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశానుసారం రాజాపేట మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న లే అవుట్లలో 10 శాతం భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను శుక్రవారం తహసీల్దార్ పాదిల రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించి టైటిల్ డీడీ నిర్ధారణ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ దినకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జమీల్, చక్రిధర్, గాంధీ, ఉమేష్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.